# Visit of External Affairs Minister to the Republic of Kenya (June 12-14, 2021)

June 08, 2021

# రిపబ్లిక్ ఆఫ్ కెన్యాకు విదేశీ వ్యవహారాల మంత్రి పర్యటన (జూన్ 12-14, 2021)

జూన్ 08, 2021

విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్, 2021 జూన్ 12 నుండి 14 వరకు రిపబ్లిక్ ఆఫ్ కెన్యాలో అధికారిక పర్యటన జరపనున్నారు. సహచర కెన్యా విదేశాంగ మంత్రితో పాటు ఆయన 3వ భారత్-కెన్యా జాయింట్ కమిషన్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశంలో ద్వైపాక్షిక సంబంధాల్లోని అన్ని అంశాలను సమీక్షించనున్నారు. చివరిసారిగా జాయింట్ కమిషన్ సమావేశం న్యూఢిల్లీలో 2019 మార్చిలో జరిగింది.

భారత్-కెన్యా సంబంధాలను మరింత పెంపొందించేందుకు, నైరోబీలో డా. జైశంకర్ కెన్యా ప్రభుత్వానికి చెందిన ఇతర మంత్రులను కూడా కలుసుకోనున్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాల్లో అభివృద్ధి భాగస్వామ్యం అనేది కీలకంగా నిలుస్తోంది, ఈ పర్యటన ద్వారా దీన్ని మరింత విస్తృతం చేసుకోనున్నారు. ఇరు దేశాల మధ్య ప్రధానమైన వారధిగా నిలుస్తున్న భారత సంతతికి చెందిన పౌరులతో కూడా ప్రధాన మంత్రి మాట్లాడనున్నారు.

ప్రస్తుతం భారత్ మరియు కెన్యాలు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ)లో సభ్య దేశాలుగా సేవలు అందిస్తున్నాయి. కామన్వెల్త్ కూటమిలో కూడా ఇరు దేశాలు సభ్యులుగా ఉన్నాయి. భారత్‌కు దీర్ఘకాల సంబంధాలు ఉన్న ఆఫ్రికా యూనియన్‌లో కెన్యా చురుకైన సభ్య దేశంగా వ్యవహరిస్తోంది.

**న్యూఢిల్లీ**
**జూన్ 08, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.